విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 | 8పేజీలు

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్‌కు ఘనస్వాగతం

విశాలాంధ్ర - రేణిగుంట : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఆయన తిరుపతి పర్యటన నిమిత్తం గురువారం ప్రత్యేక విమానంలో ఇక్కడకు చేరుకున్నారు. ఆయనకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గం గుండా తిరుపతికి బయలుదేరారు.

నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు

పకడ్బందీగా నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - తిరుపతి : నామినేషన్ల స్క్రుటినీ ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు, రిటర్నింగ్ ఆఫీసర్స్ హ్యాండ్ బుక్ మేరకు సజావుగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత ఈఆర్‌ఓ లను, అధికారులను ఆదేశించారు. గురువారం న్యూఢిల్లీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రిటర్నింగ్ అధికారులు / అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల పరిశీలనపై సందేహ నివృత్తి సెషన్ ను ఎమ్మెస్ టీమ్స్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ను ఎన్నికల కమీషన్ నిర్వహించగా విసి అనంతరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్‌ఓ లతో జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సమావేశం

2

తిరుపతిలో ఓటు అడిగే హక్కు...

కమ్యూనిస్టులకే ఉంది

నగరంలో రౌడీయిజాన్ని రూపుమాపింది, 24 కాలనీలు నిర్మించి వేలాదిమందికి ఆశ్రయం కల్పించింది కమ్యూనిస్టులే

తిరుపతిలో వీధి రౌడీలను, గూండాలను తరిమికొట్టి ప్రశాంత వాతావరణం కల్పించడంలో కమ్యూనిస్టులు పాత్ర కీలకమని, సిపిఎం నేత. కె.మురళి పేర్కొన్నారు. ఇండియాకూటమి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రైతు బజార్ ,రాయల్ నగర్ సీతమ్మ నగర్ ,ఎం ఆర్ పల్లి ,కాలనీలలో సిపిఐ అభ్యర్థి మురళి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో

ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రచారథంపై

వైసిపి నేతల బాహా..బాహి

తేల్చుకుందాం రా అంటూ సవాలు విసురుకున్న నేతలు

- తల పట్టుకున్న ఎమ్మెల్యే సంజీవయ్య

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేటలో వైసీపీ ఎన్నికల ప్రచారరథంపై ఆ పార్టీ నాయకులు తొడగొట్టి సవాలు విసురుకున్నారు. గురువారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు సూళ్లూరుపేటకు వెళ్ళిన సందర్భంగా స్థానికు వైసిపి నాయకులు కళత్తూరు శేఖర్‌రెడ్డి ప్రచార రథంపైకి ఎక్కాడు. ఎన్డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ప్రచార రథం దిగాలని కలత్తూరు శేఖర్‌రెడ్డిని ఆదేశించడంతో వివాదం మొదలైంది. అవమానంతో ఊగిపోయిన కలతూర్ శేఖర్‌రెడ్డి నువ్వా...నేనా.. చూసుకుంటాం అంటూ సవాల్ విసిరారు.ఒకే పార్టీకి చెందిన

2

ముగిసిన నామినేషన్ల పర్వం

చివరి రోజు భారీగా నామినేషన్లు దాఖలు

- నేడు నామినేషన్ల పరిశీలన

విశాలాంధ్ర - చిత్తూరు: సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల స్వీకరణపర్వం గురువారంతో ముగిసింది. నామినేషన్ల స్వీకరణ కు చివరి రోజున భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. చిత్తూరు పార్లమెంట్ సెగ్మెంట్ లకు 26 నామినేషన్లు. పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గానికి 13. కుప్పం అసెంబ్లీకి 13 పలమనేర్ నియోజకవర్గానికి 33 చిత్తూర్ నియోజకవర్గానికి 10 గంగాధర్ నెల్లూరుకు 12 పుంగనూరు నియోజకవర్గానికి ఏడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. శుక్రవారం రిటర్నింగ్ అధికారులు ఈ నామినేషన్లను పరిశీలించనున్నారు.

వైభవంగా శ్రీ కోదండరాముడి చక్రస్నానం

- రాత్రి ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన గురువారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు.

వివరాలు 2లో

చంద్రగిరి ఆర్వో కార్యాలయం వద్ద

ఉద్రిక్తత

- మద్యం మత్తులో కిరాయి మూకల భీభత్సం
- పోలీస్ బారికెడ్లను ధ్వంసం చేసి..ఎన్నికల కార్యాలయంపై దాడి
- పోలీసులు, సామాన్యులపై రాళ్ల దాడులు
- ఎన్నికల అధికారి కార్యాలయంలో నుంచి వస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కారుపై రాళ్లు, టీడీపీ జెండాలతో దాడి
- నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు

2

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: చంద్రగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఎదుట గురువారం భీభత్సం జరిగింది. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానితో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా పోలీస్ బారికేడ్లను ధ్వంసం చేసి ఆర్వో కార్యాలయం వైపు దూసుకువచ్చారు. అడుకున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. వారిని తోసివేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను ముగ్గురిపై దాడి చేశారు. రక్తగాయాలతో ఉన్న వారిని పోలీసులు రక్షించి, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

పోలీసుల బారికేడ్లను ధ్వంసం చేసి...ఆర్వో కార్యాలయం వైపు దూసుకువచ్చి.

...: చంద్రగిరి ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థిగా పులివర్తి నాని నామినేషన్ వేసేందుకు తిరుపతిలోని ఆర్వో కార్యాలయంకు వచ్చాడు.అతనితో పాటు మద్యం మత్తులో ఉన్న చిత్తూరు నుంచి వచ్చిన కిరాయి మూకలు అన్నమయ్య సర్కిల్లోని పోలీస్ బారికేడ్లను ధ్వంసంచేసి ఆర్వో కార్యాలయంవైపు దూసుకువచ్చారు.

ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి) పోలీసులను నెట్టివేశారు. వారిని దూషించారు. వాగ్వివాదం చేశారు.ముగ్గురు అమాయకులను చితకబాదారు. రాళ్ల వర్షం కురిపించారు. రక్తగాయాలతో ఉన్న బాధితులను రక్షించేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. తీవ్రంగా గాయపడిన వారిని పోలీసుల సాయంతో స్థానికులు తిరుపతి రుయాకు చికిత్స నిమిత్తం తరలించారు.

పోలీసుల సాక్షిగా...ఎన్నికల అధికారి కార్యాలయం వద్ద భీభత్సం: ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టంకు గురువారం చివరిరోజు ప్రధానపార్టీల అభ్యర్థులు నామినేషన్‌కు వచ్చే అవకాశం ఉండటంతో చంద్రగిరి డీఎస్పీ శరత్‌రాజ్‌కుమార్ అక్కడ భద్రతా ఏర్పాట్లను చేస్తున్నారు. అయితే ఎన్నికల నిబంధనలను అతిక్రమించి, పోలీసుల బారికేడ్లను ధ్వంసం చేసి ఎన్నికల అధికారి కార్యాలయం ఎదుట భీభత్సం సృష్టించిన వారిపై కఠిన చర్యలకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే సీసీ కెమెరాల ద్వారా అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించే పనిలో ఉన్నారు. చిత్తూరు వాసులను గుర్తించి, అరెస్ట్‌కు ఒక టీం చిత్తూరు వెళ్తున్నట్లు సమాచారం.

ఎన్నికల కమిషన్ సీరియస్... నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌కు ఆదేశం: చంద్రగిరి ఆర్వో కార్యాలయం వద్ద గురువారం చోటుచేసుకున్న భీభత్సం, ఎమ్మెల్యే కారుపై దాడి...అమాయకులను రక్తగాయాలు వచ్చేటట్లుగా కొట్టడం..రాళ్ల దాడి వంటి సంఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. అంతమంది అల్లరి మూకలు ఎలా ఎన్నికల అధికారి కార్యాలయం వద్దకు వచ్చారని, పోలీసుల వైఫల్యం ఉందా....అంటూ జిల్లా ఎస్పీని నివేదిక అడిగినట్లు సమాచారం. అలాగే ఘర్షణ, భీభత్సంపై తక్షణం నివేదిక పంపించాలంటూ జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశించినట్లు లెసినది. ఈఘటనల్లో పాల్గొన్న వారిపై క్రిమినల్ కేసులకు రంగం సిద్ధం చేస్తున్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) నిర్వహించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన రేపు శుక్రవారం తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి, అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించిన నామినేషన్ల స్క్రుటిని ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు, రిటర్నింగ్ హ్యాండ్ బుక్ మేరకు పరిశీలన ప్రక్రియను పకడ్బం దీగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అన్ని నియోజక వర్గాల ఈఆర్ఓ లు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

వైసిపి నేతల బాహా..బాహి

(మొదటి పేజీ తరువాయి) ఇద్దరు నేతల మధ్య ఇటీవల కొంతకాలంగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్నికల వేల ఇలా నాయకుల మధ్య వివాదాలు తారాస్థాయికి చేరుతుండడంతో ఎన్నికల బరిలో ఉన్న కిలివేటి సంజీవయ్యకు తలనొప్పిగా మారింది. తెర ముందు అంతా నేనే అంటూ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి స్థానికులను సైతం తక్కువ చేస్తూ వారి ఇమేజ్ దెబ్బతీసే విధంగా వ్యవహరించడం వివాదాలకు కారణం అవుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

వైభవంగా శ్రీ కోదండరాముడి చక్రస్నానం

(మొదటి పేజీ తరువాయి) ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు.ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రో చ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్ర స్నానం నిర్వహించారు.రాత్రి 7 గంటలకు ధ్వజావ రోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 29 నుండి మే 1వ తేదీ వరకు
కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక వసంతోత్సవాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామి వార్షిక వసంతోత్సవాలు ఏప్రిల్ 29 నుండి మే 1వ తేదీ వరకు జరుగనున్నాయి. ఇందులో భాగంగా ప్రతి రోజు ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.30 నుండి 3.30 గంటల వరకు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, ఆస్థానం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేస్తారు.ఈ సందర్భంగా మూడు రోజులపాటు సాయంత్రం 5.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో స్వామి అమ్మవా ర్లను ఘనంగా ఊరేగించనున్నారు.ఈ సందర్భంగా టీటీడీ ధార్మిక ప్రాజె క్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ధార్మిక, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ముగిసిన నామినేషన్ల దాఖలు ప్రక్రియ

- చివరి రోజు 16 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర- సత్యవేడు:సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల దాఖలు ప్రక్రియ గురువారంతో ముగిసింది.సత్యవేడు అసెంబ్లీ స్థానానికి సంబంధించి చివరి రోజు 16 నామినేషన్లు దాఖలయినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు తెలిపారు.వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ తరపున మాజీ జడ్పీటీసీ బీరేంద్రవర్మ ఒక సెట్టు నామినేషన్ పత్రాలను సమర్పించారు.అదే విధంగా లిబరేషన్ కాంగ్రెస్ నుంచి తాడేవల్లికి చెందిన రిటైర్డ్ ఐఏఎస్ విజయ్కుమార్ ఒకసెట్టు, కాంగ్రెస్ పార్టీ నుంచి సత్యవేడు మండలం రామచంద్రపురం చెందిన సుజాత ఒక సెట్టు,బీఎస్పీ నుంచి నారాయణవనం మండలం బ్రాహ్మణ బ్రాహ్మణతాంగెల్ చెందిన సుప్రియ ఒక సెట్టు,ధనంజేయం ఒకసెట్టు, దళిత బహుజన పార్టీ నుంచి కేవీబీపురం మండలం పెరిందేశంకు చెందిన తలారి బత్తెయ్య ఒకసెట్టు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా,స్వతంత్ర అభ్యర్థులుగా సత్యవేడు మండలం ఓబుల్ రాజుడ్రిగకు చెందిన చెంచయ్య,కేవీబీపురం మండలం ఆరెకు చెందిన వెట్టివెంకటేశు ,సత్యవేడుకు చెందిన జెడ్డా నాగదుర్గ మేఘన,బీ ఎన్కండ్రిగకు చెందిన కొమ్మాల రాఘవయ్య, కేవిబి మండలం కళత్తూరుకు చెందిన కొల్ల విజయ్కుమార్ థామస్,తిరుపతికి చెందిన కిరణ్ కుమార్ ఒక్కో సెట్టు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.కాగా పెందుర్తి, సుజాతనగర్ చెందిన యాతాటి రమేష్ బాబు టీడీపీకి ఒకసెట్టు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా రెండుసెట్ల నామినేషన్ పత్రాలను అందించారు.కాగా ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియలో ఈనెల 24 వరకు 23 నామినేషన్లు ఎన్నికల అధికారికి చివరి రోజు 16 నామినేషన్లతో కలుపుకొని మొత్తం 39 నామినేషన్లు అందినట్లు రిటర్నింగ్ అధికారి రామాంజనేయులు తెలిపారు.

జోరుగా టిడిపి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బైరెడ్డిపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు జోరుగా ఇంటింటి ప్రచారం గురువారం చేపట్టారు పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. అమర్నాథ్ రెడ్డి ని గెలిపించాలని కోరుకుంటూ ఇంటింటి ప్రచారం చేపట్టారు భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల మేనిఫెస్టోను ఇంటింటికి పంచిపెట్టి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, బైరెడ్డిపల్లి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, బైరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బి ఎస్ జై కుమార్, మాజీ మండల అధ్యక్షులు బిఎస్ కృష్ణవేణి జై కుమార్, పలమనేరు నియోజ కవర్గ తెలుగు యువత అధ్యక్షులు భువన చంద్ర గౌడ్, మండల జన సేన బీజేపీ నాయకులు,కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జేఈఈలో మెరిసిన నాగోలు యశ్వంత్ కుమార్ రెడ్డి

- జాతీయ స్థాయిలో 253వ ర్యాంకు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు చెందిన నాగోలు యశ్వంత్ కుమార్ రెడ్డి జేఈఈ మెయిన్స్ లో మెరిశాడు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు గురువారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో నాగోలు యశ్వంత్ కుమార్ రెడ్డికి జాతీయ స్థాయిలో జనరల్ విభాగంలో 99.99 పర్సంటైల్ తో 253వ ర్యాంకు దక్కింది. యశ్వంత్ గణితంలో 100, భౌతికశాస్త్రంలో 99.51, రసాయన శాస్త్రంలో 99.94 పర్సంటైల్ సాధించాడు. ఈ విద్యార్థి రాజమండ్రిలోని తిరుమల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు. యశ్వంత్ కుమార్ రెడ్డి తల్లి జి.ప్రవీణ పెళ్లకూరు మండల వ్యవసాయశాఖ అధికారిణిగా... తండ్రి నాగోలు సురేంద్రరెడ్డి తొట్టంబేడు మండల వ్యవసాయశాఖ అధికారిగా పని చేస్తున్నారు. యశ్వంత్ రెడ్డి ప్రాథమిక దశ నుంచి ఎంతో క్రమశిక్షణతో చదివి ఈ ర్యాంకు సాధించాడు. యశ్వంత్ రెడ్డికి జేఈఈ మెయిన్స్ లో జనరల్ విభాగంలో జాతీయ స్థాయిలో 253వ ర్యాంకు రావడం పట్ల అతని తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులు, పలువురు అభినందించారు. యశ్వంత్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు కోరుకున్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాకాల : రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం పాకాల రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది రైల్వే పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పాకాల - పూతలపట్టు రైల్వే స్టేషన్ల మధ్య న 53వ కిలోమీటర్ వద్ద రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండగా రైల్వే ఉద్యోగులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రైలు వేగంగా ఢీకొనడంతో మృతుడి శరీర భాగాలు గుర్తుపట్టలేని విధంగా దూరంగా చెల్లాచెదురుగా పడిపోయాయి. మృతుడి వయసు 40 - 45 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై రైల్వే ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మలేరియా రహిత సమాజం కోసం కృషిచేద్దాం

- డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ

విశాలాంధ్ర - గూడూరు : మలేరియా రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ సమిష్టిగా కృషిచేద్దామని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎన్. మస్తానమ్మ అన్నారు. గురువారం అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మస్తానమ్మ మాట్లాడుతూ నీరు నిల్వ లేకుండా ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. యూపీహెచ్ సీ వైద్యాధికారి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ వారానికి ఒక రోజు డ్రై డే, డ్రైడేను పాటించాలన్నారు. దీంతో దోమల ఉత్పత్తి తగ్గుతు ందన్నారు. దోమ కుట్టకుండా, పుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ కే. రామరాజు, సీహెచ్. శ్రీనివాసరావు, గోపి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలవాలి

- అలిపిరిలో టెంకాయలు కొట్టిన వైసీపీ నాయకులు తుంటి సుధా యాదవ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా అఖండ మెజారిటీతో గెలుపొందాలని గురువారం మంగళంకు చెందిన వైసిపి నాయకులు తుంటి సుధా యాదవ్ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద 501 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా తుంటి సుధాయాదవ్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చెవిరెడ్డి కుటుంబానికి ప్రజలు మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ అధికారం చేపట్టేలా ప్రజలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ వైసీపీ బాధ్యులు గుండ్రాజు శివశంకర్ రాజు, అధ్యక్షులు రమేష్, వార్డు సభ్యులు శ్రీరాములు, ప్రదీప్, శ్రావణ్, రాఘవులు, చెవులు, మణికంఠ, మురగా, నాగరాజు, ఢిల్లీప్ర సాద్, సాయి, యశ్వంత్, రాజేష్, కార్తీక్, వినయ్, మస్తాన్ పాల్గొన్నారు.

మేము సైతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఐదేళ్లుగా అంధకారంలో మగ్గుతున్న ఆంధ్ర రాష్ట్రంలో తిరిగి వెలుగులు నింపేం దుకు మేము సైతం అంటూ ప్రొఫెషనల్స్ ఎన్నికల ప్రచారంలోకి దిగారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా 'మేము సైతం-మన రాష్ట్రం కోసం' అనే నినాదంతో కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో చర్చించి... ఆయన గెలుపే లక్ష్యంగా తెలుగు ప్రొఫెషనల్స్ విభా గం సభ్యులు పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రొఫెషనల్ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చాళుక్య, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రెసిడెంట్ మోహన్ లాల్, ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర,సభ్యులుభాను, విష్ణు, మౌళి, శివ శ్లంకర్, డా.పవన్ పాల్గొన్నారు.

అందరిని ఆకట్టుకున్న పసిహృదయం

– విరాళంతో చిన్నారి ధాతృత్వం...

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : కల్మషం ఎరగని పసి హృదయం విరాళం అందించి అందరిని ఆకట్టుకుంది... ఆ నాయకుడిని చూ స్తూనే పరిగెత్తుకుంటూ వచ్చి తను ఎప్పటినుంచో హుండీలో పొందు పరచుకున్న డబ్బులు ఆ నాయకుడికి అందజేసి ధాతృత్వంను చాటు కుంది. పేరులోనే కాదు... నిజంగా తను రత్నమని నిరూపించుకుంది చిన్నారి రత్న మౌనిక. శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి విజయానికి నా వంతు కృషి అంటూ ఆ పాప చెప్పిన మాటలు ఇంకా నియోజకవర్గ ప్రజల చెవిలో మారుమోగుతూనే ఉన్నాయి.... ఈ సంఘటన శ్రీ కాళహస్తిలోని 23వ వార్డు నందు గురువారం చోటుచేసుకుంది.. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి బొజ్జల కార్యక్రమంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో ఉన్నప్పుడు, ఓ చిన్నారి పరిగెత్తుకుంటూ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వద్దకు వచ్చి తాను ఎప్పటినుంచో హుండీలో దాచిపెట్టుకున్న డబ్బులను బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి అందజేసి మీ విజయానికి నా వంతు సహాయం అంటూ ఆ చిన్నారి (రత్న మౌనిక) చెప్పిన మాట లకు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కరిగిపోయి, ఆ పాపని హత్తుకుని, ఆ చిన్నారి ధాతృత్వానికి అభినందనలు తెలియజేశారు. చిన్నారి చేసిన దాతృత్వానికి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

అభివృద్ధిని చూసి కృపాలక్ష్మిని గెలిపించండి

– ఎంపీపీ లతాబాలాజీ

విశాలాంధ్ర – కార్వేటినగరం : నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేశారని నారాయణస్వామి కుమార్తె కృపా లక్ష్మికి ఓట్లు వేసి గెలిపించాలని ఎంపీపీ ఆర్ లతా బాలాజీ అన్నారు. గురువారం కొటార్వేడు దళితవాడ, కోటర్ వేడు, వత్తులూరు, ఒంటెలవారిపల్లె గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఎంపీపీ లతా బాలాజీ సమక్షంలో జనసేన టిడిపి నాయకులు వైసిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నిరుపేదల లబ్ధిదారుల కు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి పలువురు పార్టీల నుంచి వైసీపీలో చేరుతున్నారన్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కుమార్తెలు, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, ప్రతిభా గాంధీ, దాము, మండల కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, సర్పంచులు షీలా రాణి, ధనంజయ వర్మ, గుణవతి లోకనాథ నాయుడు,, విమల ఆనంద్, ధన శేఖర్ యాదవ్, మురగయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ యాదవ్, జె సి ఎస్ చైర్మన్ పురంధర్ సుబ్రహ్మణ్యం, శేషాద్రి,వెంకటేష్, మునికృష్ణ, చంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శేఖర్, హమీద్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

సంజీవ్ అన్నకు మద్దతుగా వైయస్సార్ సిపి నాయకులు ప్రచారం

విశాలాంధ్ర – పెళ్లకూరు: మండలంలోని రావులపాడు పంచాయతీలో వైఎస్ఆర్సీపి పార్టీ నాయకులు గడపగడప ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్యను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దిల గురుమూర్తి ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా పెళ్లకూరు మండల నాయకులు తెలియజేశారు. రావులపాడు లో గడపగడపకు వెళ్లి ఐదేళ్ల పాలనలో మంచి సంక్షేమం అందినది అయినట్లయితే మళ్లీ సంక్షేమం కోసం మీరందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న సీఎం చేసుకోవాలని సంజీవయ్య ఎమ్మెల్యేగా గెలిపించు కోవాలని తెలియజేశారు. మహమ్మారి కరోనా టైం లో కూడా పేద ప్రజలకు అండగా నిలిచి అందరికీ అందవలసిన ప్రతి ఒక్క సంక్షేమాన్ని అందజేసి అందరిలో ఒక్కడిగా నిలిచిన సంజీవనను గెలిపించాలని వైఎస్ఆర్సీపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోగంజి దయా కృష్ణ,స్టాలిన్,శంకర్,వెంకటేష్,మునిబాబు పాల్గొన్నారు.

677మంది వలంటీర్లు రాజీనామా

– అధికార పార్టీ నేతల ఒత్తిడే కారణం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి నియోజవర్గంలో 1,624మంది వలంటీర్లు ఉండగా ఇందులో గురువారం నాటికి 677మంది రాజీనామా చేశారు. ఇందుకు అధికార పార్టీ నేతల ఒత్తిడే కారణమని అభియోగం ఉంది. అధికారిక సమాచారం మేరకు శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో 383మంది వలంటీర్లు ఉండగా... ఇందులో 237మంది రాజీనామా చేశారు. శ్రీకాళహస్తి గ్రామీణ పరిధిలో 297మంది వలంటీర్లు ఉండగా ఇప్పటి వరకు 47మంది రాజీనామా చేశారు. ఇక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నం దుకు అధికారులు ముగ్గురిని తొలగించారు. తొట్టంబేడులో 232 మంది వలంటీర్లు ఉండగా ఇందులో 51మంది రాజీనామా చేశారు. ఏర్పేడు మండలంలో 308 మంది ఉండగా ఇందులో 109మంది రాజీనామా చేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు నలుగురిని అధికారులు తొలగించారు. ఇక రేణిగుంట మండలంలో 404మంది వలంటీర్లు ఉండగా... ఇందులో ఇప్పటి వరకు 233మంది రాజీనా మా చేశారు. ఈ నాలుగు మండలాల్లో వలంటీర్ల రాజీనామా పరం పర ఇంకా కొనసాగుతూనే ఉంది. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ రాజీనా మా చేసే వలంటీర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. సార్వత్రి క ఎన్నికల్లో మళ్లీ గెలిచేందుకు వైసీపీ నేతలు ఇలా కుట్రలు చేస్తున్నా రనే ఆరోపణ వస్తోంది. వార్డు, గ్రామ ఇన్ ఛార్జిల నుంచి వలంటీర్లపై ఒత్తిడి తెచ్చి రాజీనామా చేయిస్తున్నారు. అయితే స్వతహాగా రాజీనామా చేసినట్లు వారి వద్ద చెప్పిస్తున్నారు. వలంటీర్ల వద్ద ఉన్న సమాచారం... ఓటర్లతో ఉన్న సంబంధాలను ఎన్నికల్లో తమకు అనుకూలంగా మలుచుకోవాలని వైసీపీ నేతలు చూస్తున్నారు. ఎన్నికల వేళ ఓటర్లను ప్రభావితం చేయకుండా రాజకీయ ప్రచారా లకు వలంటీర్లు దూరంగా ఉండాలని ఎన్నికల సంఘం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు ఈ రాజీనామా ఎత్తుగడ వేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి సచివాలయం వెళ్లి వలంటీర్లను నయానా భయానా ఒప్పిస్తున్నారు. రాజీనామా చేసినం దుకు 'ప్రతిఫలం' కూడా ఇస్తామని వలంటీర్లకు ఆశ చూపుతున్నారు. వైసీపీ నేతల ప్రలోభాలకు కొందరు లొంగడం లేదు. వైసీపీనే మళ్లీ అధికారంలోకి వస్తుందని... మళ్లీ ఉద్యోగం ఇస్తామని ఆ పార్టీ నేతలు మభ్య పెడుతుండటంతో కొందరు వలంటీర్లు రాజీనామా చేయడానికి అంగీకరిస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ కోసం పని చేయని వారికి... ఆతరువాత గుర్తింపు ఉండదని భయపెడుతున్నారు కూడా. దీంతో కొందరు వలంటీర్లు దిక్కుతోచని స్థితిలో తమ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నారు. వలంటీర్ల వద్ద బలవంతంగా రాజీనామాలు చేయించకుండాఎన్నికలఅధికారులుతగుచర్యలు తీసుకోవాల్సిఉంది.

ఈదువారిపల్లెలో కాంగ్రెస్ ప్రచారం

విశాలాంధ్ర – కార్వేటినగరం : ఈదువరి పల్లెలో గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రచార నిర్వహించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ప్రత్యేక హెూ దావస్తుందని, దీంతో యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓట్లు వేసి గెలిపిం చాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోతా రెడ్డి శివారెడ్డి, యుగంధర్ నాయుడుపాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ శ్రీకాళహస్తి, రేణిగుంట మండలాలకు చెందిన పలువురు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూట మి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో తన విజయానికి కృషి చే యాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారి లో శ్రీకాళహస్తి మండలం గొల్ల పల్లి నుంచి భూపతి, శివ కుమార్, భాస్కర్, అరుణాచలం, రాజశేఖర్, వెంకట రమణ, బాబు, జానకి రామ్, రాజా, వేంకటాద్రి, వెంకటేష్, మునస్వామి, ప్రసాద్ తో పాటు సుమారు 50 మంది ఉన్నారు. ఇక రేణిగుంట పట్టణం నుంచి వైసీపీ వార్డు సభ్యుడు జగన్, ఆయన సతీమణి విజయలక్ష్మితో పాటు సుమారు 50 మంది టీడీపీలోచేరారు. ఈకార్యక్రమంలో బొజ్జల రిషితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ హుండీ ఆదాయం

రూ. 74,79,615.00

విశాలాంధ్ర-చిత్తూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం,శక్తిపీఠం,శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానములో గురువారము జరిగిన హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఆదాయం 63 రోజులకు గాను నగదు రూపంలో రూ. 74,79,615.00, బంగారు 42 గ్రాములు, వెండి 540 గ్రాములు, యూస్ ఐదు డాలర్ నోటు ఒకటి, యూయస్ ఒకటి నోట్లు రెండు, ఓమన్ వందబైసా నోటు ఒకటి,కెనడా 5 సింక్యూ డాలర్ ఒకటి, కెనడా ఐదు విజింట్ డాలర్ 1,సౌది అరేబియా రియల్ నోటు ఒకటి మరియు శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానము ఆదాయం రూ. 53,046.00 వచ్చినవి. సదరు లెక్కింపునకు దేవస్థాన ఛైర్మన్ వి. నాగరాజ రెడ్డి మరియు ధర్మకర్తల మండలి సభ్యులు కే. హైమావతి,భాస్కర్ రెడ్డి, బుడ్డమ్మ, దేవస్థాన కార్యనిర్వహాధికారి చంద్రమౌళి, ఆలయ ప్రధాన అర్చకులు, కుప్పం గ్రూపు దేవస్థానముల కార్యని ర్వహణాధికారి వై.వి.చలపతి, చౌడేపల్లి పోలీస్ సిబ్బంది, ఐసిఐసిఐ బ్యాంకు, దిగువపల్లి వారు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

దోమల పుట్టరాదు దోమలు కుట్టరాదు

– ఆరోగ్య సిబ్బందిచే మలేరియాపై ర్యాలీ

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా ఏప్రిల్ 25 న నిర్వహిస్తారు, ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది. డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో గురువారం మలేరియా వ్యాధి నిర్మూలనకై గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు,ఇంటి చుట్టూ మురుగునీరు అంటువ్యాధులతో ఎందుకీ పోరు,దోమలను నిర్మూలిద్దాం.. మలేరియా వ్యాధిని కట్టడి చేద్దాం దోమలు పుట్టకుండా.. కుట్టకుండా నిర్మూలిద్దాం..దోమ తెరలు వాడండి, దోమలను నివారించండి, వేపాకు పొగ – దోమలకు సెగ, నిల్వ ఉన్న నీళ్లు, దోమల ఉత్పత్తికి పుట్టినిల్లు, ఫ్రైడే ఫ్రైడే పాటించండి – దోమలను నివారించండి అంటూ పలు నినాదాలు చేస్తూ అవగా హన ర్యాలీ చేపట్టారు. మలేరియా జ్వరాలను కట్టడి చేయాలంటే మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు, నీటి నిల్వలు లేకుండా

చూసుకోవాలని తెలియజేశారు. దోమలు లేని మండలం దోమలు లేని గ్రామాలుగా ప్రకటించుకోవాలంటే అందరం సమిష్టి కృషితో పనిచేస్తూ పారిశుద్ధ్యాన్ని చక్కబెట్టి, దోమల ఉత్పత్తికి ఆవాసాలైన నీటి నిల్వలు లేకుండా చేయాలని వైద్యాధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎ లు, నర్సులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఆర్ ఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి మధుసూదన్ రెడ్డికి గురువారం రోజున బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు పుంగనూరు అభ్యర్థిగా బోడే రామచంద్ర యాదవ్ నామినేషన్ పత్రాలను అందించి నామినేషన్ వేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పార్టీలకు ప్రత్యామ్యంగా ప్రజలు ముందుకు వచ్చిన బీసీవై పార్టీని చెరుకు గుర్తుపై ప్రజలు ఏకతాటిపైకి వచ్చి ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.

జేఈఈలో ఎంజీఎం విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జేఈఈ మెయిన్స్‌లో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం కళాశాల విద్యార్థి ఏ.వినయ్ విశేష ప్రతిభ కనబరిచాడు. వినయ్ 95.52 పర్సంటైల్ సాధించాడు. సబ్జెక్టుల వారీగా చూస్తే గణితంలో 97.46, భౌతిక శాస్త్రంలో 96.37, రసాయన శాస్త్రంలో 87.57 పర్సంటైల్ సాధించాడు. ఈ విద్యార్థిని కళాశాల డైరెక్టరు గుడ్లూరు మయూర్, ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం, అధ్యాపక బృందం అభినందించారు.

నేదురు మల్లి నామినేషన్‌లో పాల్గొన్న గురుమూర్తి

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరి శాసనసభ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్తి కాంగ్రెస్ తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి హాజరయ్యారు. నామినేషన్ సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఎన్డీఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లాబాబు సమక్షంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరిక



విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతి కి చెందిన అప్పినేపల్లి కంచం రామకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు సందర్భంగా చల్లా రామచంద్ర రెడ్డి ,కంచం రామ కృష్ణ నాయుడుతో సహా 150 కి పార్టీ కండువాలు కప్పి తెలుగు దేశం పార్టీలో చేర్చుకున్నారు ఈ సందర్భంగా కంచం రామకృష్ణ నాయుడు మీడియాతో మాట్లాడుతూ చౌడేపల్లి మండలం దిగుపల్లి పంచాయతీ మరియు కాగితి పంచాయతీల కు చెందిన అప్పినేపల్లి దిగువ కొలింపల్లి అట్లవారిపల్లి, మేకలపల్లి , నగరి మిట్టపల్లి , గ్రామాలలో నాపై అభిమానంతో ప్రజలు యువకులు మహిళలు నాపై నమ్మకంతో మంచి నాయకత్వం గల పుంగనూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో మేము గురువారం దాదాపు నూరు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు , మీ గ్రామాలకు ఏ సౌకర్యం కావాలన్నా మొహమాటం లేకుండా మా దృష్టికి తెచ్చిన యెడల కచ్చితంగా మీకు ,ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని చేసి చూపిస్తామని చల్లా రామచంద్రారెడ్డి హామీ ఇచ్చారన్నారు ,ఈ సందర్భంగా పుంగనూరు నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మన నియోజక వర్గంలో అభివృద్ధి చెందడానికి దోహదపడే కంచం రామకృష్ణనా యుడు లాంటి మంచి నాయకుడు ప్రతి పంచాయతీలోనూ ఉన్నట్లయితే కచ్చితంగా తెలుగుదేశం పార్టీ మే 13 జరిగే అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో , చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి , ప్రతిప్ రాజు , చంద్రమౌళి , బోయకొండ సుబ్బు, రెడ్డప్ప నాయుడు , కృష్ణ మూర్తి , ముని వెంకటప్ప , వెంకటరమణ , దుర్గ సముద్రం పర మేష్ , తెలుగుదేశంపార్టీకార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

గిరిజన నేతలు ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయం కోసం గిరిజన నేతలు ఎస్టీ కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం వారు చిందేపల్లి, కోబాకు, గోవిందవరం, ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచా రం చేశారు. వైసీపీ ప్రభుత్వం గిరిజనులకు చేసిన అరాచకాలు, అన్యా యలను, అక్రమాల గురించి తెలియ చేస్తున్నారు. రాబోయే కాలంలో మంచి జరగాలంటే సైకిల్ గుర్తుకే ఓటువేసి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని గిరిజనులను అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో తిరుపతి పార్లమెంటు ఎస్‌టిసెల్ అధ్యక్షులుయం.సుబ్బయ్య,వి.రమేష్,శీను,మారయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదరహిత పాలనకు వైకాపాకు పట్టం కట్టండి

- డిప్యూటీ సిఎం నారాయణస్వామి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పేదరహిత పాలన కావాలంటే వైకాపా కు మరోసారి పట్టం కట్టాలని డిప్యూటీ సిఎం నారాయణ స్వామి కోరారు.గురువారం గంటావారి పల్లి,జక్కదన పంచాయితీ లలో జిడినెల్లూరు నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బోడిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సిఎం నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుపరిచిన నవరత్నాలు వల్ల ప్రతిఒక్కరు లబ్దిపొందారని అన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తన కుమార్తె కృపాలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.గతంలో తనను రెండు సార్లు ఈ నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించారని,అదేవిదంగా తన కుమార్తెను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగ రాణి,జెడ్పిటిసీ సభ్యులు సుకుమార్, పద్మనాభరెడ్డి, హేమసుందర్ రెడ్డి,రామయ్య,సుబ్బయ్య, ముని చంద్రా రెడ్డి,సిద్దయ్య,తోకల మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన రామచంద్ర యాదవ్

రామచంద్రా యాదవ్‌కు అడుగడుగున స్వాగతం పలికిన ప్రజలు

- బీసీవై పార్టీకి ప్రజలు మద్దతు తెలుపుతున్నారన్న రామచంద్రయాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు:2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పర్వం గురువారంతో ముగింపు కానుండడంతో నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ స్థానిక ఎన్నికల అధికారి కార్యాలయంలో నామినేషన్ వేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పట్టణంలోని పుంగమ్మ చెరువు కట్టపై వెలిసి ఉండు వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థ ప్రసాద స్వీకరించి అనంతరం నగిరి ప్యాలెస్ నుండి జనసంద్రం నడుమ బజారు వీధి మీదుగా ఎంబిటీ రోడ్డు విదుగా వస్తూ గోకుల్ సర్కుల్ నందు బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తూ బీసీవై పార్టీకి చెరుకు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలును కోరడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి అడుగడుగునా స్వాగతం పలికిన బీసీవై పార్టీ నాయకులకు కార్యకర్తలకు నా అభిమానులకు భారీగా తరలివచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు రౌడీయిజం గుండాయిజం దోపిడీ నాయకులను నియోజవర్గం చిత్తూరు జిల్లా నుండి తరిమి కొట్టడం కోసమే భారీగా తరలి వచ్చారన్నారు పుంగనూరు నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇసుక మైనింగ్ మద్యం ఎర్రచందనం ద్వారా కోట్లాది రూపాయలు దండుకోవడం జరిగింది కానీ నియోజకవర్గంలో ఏటువంటి అభివృద్ధి చేయలేదన్నారు జిల్లావ్యాప్తంగా రౌడీలను గుండాలను తయారు చేసి ప్రజల మీదుకు దాడులకు ప్రేరేపించడం జరిగింది కానీ ఏటువంటి అభివృద్ధికి జిల్లా నోచుకోలేదన్నారు మంత్రివర్గంలో రెండో స్థానంలో ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ గాని ఇంజనీరింగ్ కాలేజీలు కానీ పరిశ్రమలు గానీ పెట్టే అవకాశం ఉన్నప్పటికీ పెట్టలేకపోయా రన్నారు మూడుసార్లు గెలిపించిన ఆయన ప్రజలను తన కాళ్ళ కింద బానిసలుగా చూస్తున్నారు గాని ప్రజాభివృద్ధికి ఎక్కడ తోడ్పాటు అందించలేదు అన్నారు ముఖ్యంగా ఆయన శివశక్తి పాల డైరీ నుండి ప్రజల నుండి తక్కువ ధరకే పాలును దోచుకుని పాడి రైతులందరినీ తీవ్ర నష్టానికి గురి చేయడం జరిగిందన్నారు. మామిడి రైతులను కూడా ఇతర ఫ్యాక్టరీలకు మామిడి కాయలును రైతులను అమ్ముకోనివ్వకుండా అడ్డుకొని తన జ్యూస్ ఫ్యాక్టరీ కె తరలించడం జరిగిందన్నారు ప్రజల నుండి కోట్లాది రూపాయలు దోచుకుని విదేశాల్లో పెట్టుబడు రూపంలో పెట్టడం జరిగిందన్నారు నియోజవర్గంలో ఎక్కడ చూసినా పేదల భూములను లాక్కొని వేలాది ఎకరాలు బినామీ పేర్లతో దాచుకోవడం జరిగిందన్నారు టిడిపి వైసిపి రెండు ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదని రెండు దొందు దొందే అన్నారు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో లాలూచీపడి పుంగనూరు తంబాలపల్లి నందు డమ్మీ నాయకులను నిలిపి పెద్దిరెడ్డి గెలుపుకు పరోక్షంగా సహకరించడం జరిగిందన్నారు దానికి ప్రతిఫలంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి సంబంధించిన శిరిడి సాయి ఎలక్ట్రికల్ కంపెనీ నుండి 40 కోట్ల రూపాయలు నారా చంద్రబాబు నాయుడు పార్టీకి విరాళాలలో రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఉన్న దోపిడీ పార్టీని సాగనంపడం కోసం ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తుండడంతో నేను ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా బీసీవై పార్టీని ఎనిమిది నెలల ముందుట స్థాపించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగిందని ప్రజల పక్షాన బి సి వై పార్టీ ఎల్లప్పుడు పనిచేస్తుందన్నారు అందుకని ప్రజా పాలన అందించడం కోసం గురువారం రోజున నామినేషన్ ప్రజల ఆశీస్సులతో వేయడం కోసం రావడం జరిగినది అన్నారు టిడిపి వైసిపికి బీసీవై పార్టీ ప్రత్యాయం కావడంతో ప్రజలు దండోప దండుపాలుగా తరలిరావడం జరిగిందన్నారు. మేము అధికారంలోకొస్తే వచ్చిన సంవత్సర కాలంలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం కోసం పతాంజలి లాంటి పెద్ద పరిశ్రమ పుంగనూరు తెచ్చి ?10,000 నుండి 15000 మందికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు నియోజకవర్గంలో ఉన్న ప్రతి పాడి రైతుకు ఉచితంగా పాడి ఆవును ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి మండలంలో పాలు డైరీ ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర చెల్లించడం జరుగుతుందన్నారు అలాగే రైతుల మామిడి టమాట లాంటి వాటికి పరిశ్రమలు ఏర్పాటు చేసి రైతన్నలు ఆదుకోవడం జరుగుతుందన్నారు రైతుల పెట్టుబడి కింద నగదు సాయం అందిస్తామన్నారు ధర నియంత్రణ నిధి ఏర్పాటు చేసి రైతులు అండగా నిలబడతామన్నారు మహిళా సంక్షేమం కోసం మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకొని రావడం జరుగుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఒక ఛాన్స్ అవకాశం కల్పించి చెరుకు రైతు గుర్తుపై ప్రజలంతా ఓటు వేయాలని కోరుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదిశంకరలో ఫ్రెషర్స్ ఫెస్ట్

విశాలాంధ్ర - గూడూరు : ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ ఫెస్ట్ - 2024లో భాగంగా మూడు విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామని ఆ ఇంజనీరింగ్ కళాశాల హెచ్‌ఓడీ హరి తెలిపారు. పురుషుల విభాగంలో వాలీబాల్, కోకో, కబడ్డీ పోటీ లను నిర్వ హించారు. విద్యార్థులు ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొని వారిలోని ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల హెచ్‌ఓడీ హరి మాట్లాడుతూ విద్యార్థులు చదువు లతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించడంతో మంచి ఉపాధి అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి మరింత ప్రోత్సాహం అం దించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్ద నున్నట్లు తెలిపారు. ఫ్రెషర్స్ కు అకాడమిక్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ విభాగాల్లో పోటీలు నిర్వహించడంతో కళాశాల ఆవరణం కోలాహలంగా మారింది.

అట్టహాసంగా పులివర్తి నాని నామినేషన్ మహోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నామినేషన్ మహోత్సవం గురువారం అట్టహాసంగా జరిగింది.ఎక్కడ చూసినా జనం.. ఎటువైపు చూసినా జనం.. పసుపు,తెలుపు, కాషాయం జెండాలతో రంగుల హరివిల్లు నెలకొంది.నింగినంటే నినాదాలతో నామినేషన్ ర్యాలీ మహోత్సవం హోరెత్తింది. జై నాని.. జైజై నాని నినాదాలతో దిక్కులు పిక్కటిల్లాయి. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం.. ర్యాలిలో మేళతాళాలు.. డప్పు వాయిద్యాలు, ఆనందోత్సాహాల మధ్య నామినేషన్ మహోత్సవ కార్యక్రమం కొనసాగింది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఉదయం 6 గంటలకు చంద్రగిరిలోని నాగాలమ్మ ఆలయం, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక నిర్వహించారు.అనంతరం టవర్ క్లాక్ కూడలిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.రఘునాథ్ రిసార్ట్స్ లోని ఆయన స్వగృహంలో గోపూజ కార్యక్రమం చేపట్టారు. అక్కడి నుంచి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకు న్నారు.అగ్రహారం (సదరన్ స్పైస్) కూడలి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. 40 వేల మందికి పైగా టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.మండుటెండను సైతం లెక్కచేయకుండా నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో ప్రజలు, మహిళలు, యువత అడుగడుగునా సంఘీభావం తెలిపారు. యువత క్రేన్ సహాయంతో భారీ గజమాజలతో పులివర్తి నానిని సత్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్వోకు నామినేషన్ పత్రాలను అందజేశారు.నా గెలుపు ఖాయం ...చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తర్వాత పులివర్తి నాని మీడియా తో మాట్లాడుతూ.. నామినేషన్ కార్యక్రమానికి హాజరైన అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేశారం టూ,ర్యాలీ కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తి ఇబ్బంది పడిన వారికి క్షమాపణలు చెప్పారు. ఇదే స్ఫూర్తి పోలింగ్ రోజున కూడా కొనసాగించాలని పులివర్తి నాని కోరారు. నా గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. మెజార్టీ పైనే దృష్టి పెట్టమని ఎంతో ఆత్మ విశ్వాసంతో చెప్పుకొచ్చారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకం వమ్ము కాకుండా పని చేస్తాను అని పులివర్తి నాని ప్రజలకు మాట ఇచ్చారు.

చంద్రగిరిలో "జనజాతర "

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామినేషన్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :చంద్రగిరి వైఎస్ఆర్సీపీ అసెంబ్లీ అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామి నేషన్ ప్రక్రియ.. ఎన్నికల అనంతరం విజయోత్సవ వేడుకగా ఉందని ప్రముఖులు పేర్కొన్నారు. ఈ వేడుకకు చంద్రగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆరు మండలాలు చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం, తిరుపతి రూరల్ నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు పోటెత్తారు. మండు టెండలను సైతం లెక్కచే యక తరలివచ్చిన ప్రజానీకంతో రహదారులు కిక్కిరిసి పోయాయి. భారీ క్రేన్ లతో భారీ మాలలతో పార్టీ శ్రేణులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని సత్కరించారు. డప్పుల మోత మోగింది.. బాణసంచా పేలుళ్లు నిర్విరామంగా కొనసా గాయి.. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. వైసిపి జెండాలు రెపరెపలాడాయి. జై జగన్ నామస్మరణతో అబి మానం ఉప్పొంగింది. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు వెల్లువెత్తాయి. గురువారం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ జనజాతరను తలపించింది. మహిళలు అడుగడుగున హారతులు పట్టారు. తొండవాడ, చెర్లోపల్లి, తుమ్మలగుంట, గాంధీపు రం వద్ద ఘనంగా ఆహ్వానం పలికారు. మహిళలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకుల్లో జోష్ నెలకొంది. యువత కేరింతలు ఆకాశాన్నంటాయి. జానపద కళాకా రుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చంద్రగిరి నియోజక వర్గంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పట్ల ఆధరణ, జగన్ మోహన్ రెడ్డి సంక్షేమాభివృద్ధి విధానాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం పట్ల అభిమానం ఏమాత్రం తగ్గలేదని ప్రభంజనంగా తరలివచ్చిన ప్రజలు రుజువు చేశారు.తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కుటుంబ సమేతంగా గురు వారం వేకువజామున తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటే శ్వర స్వామిని, చాముండేశ్వరి దేవి, చంద్రగిరి మూలస్థాన మ్మ, చంద్రగిరి నాగాలమ్మ ఆలయాలలో అమ్మ వారి పాదాల చెంత నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకుల నుంచి నామినేషన్ పత్రాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందుకున్నారు. క్రిస్టియన్ మత పెద్దలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారిని ఆశీర్వదించారు. అంతకుముందు తల్లిదండ్రులు చెవిరెడ్డి లక్ష్మీ భాస్కర్ రెడ్డి ఆశీర్వాదం అందుకున్నారు. అల్లారుముద్దుగా చూసుకునే నానమ్మ విజయోస్తు అంటూ దీవెనలు అందించారు. నాగాలమ్మ ఆలయం వద్ద పూజలు అనంతరం తరలివచ్చిన ప్రజలను ఆత్మీయంగా పలకరిం చారు. అభివాదం చేస్తూ విధేయతను కనబరిచారు. నాగాలమ్మ ఆలయం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్దకు చేరుకు న్నారు. భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నిర్ణీత గడువులో తిరుపతి ఆర్డీవో కార్యాల యంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందజేశారు.

ఉమ్మడి పార్టీ అభ్యర్థులను గెలిపించండి

- రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక బైరాగి పట్టీల్లో గురువారం ఉమ్మడి పార్టీ అభ్యర్థి కి మద్దతుగా గ్లాస్ గుర్తుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరని శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థిగా వరప్రసాద్.ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథకాలు, కావాలంటే తెలుగుదేశం పార్టీ, అటు ఉమ్మడి పార్టీ అభ్యర్థి అయినా ఆరని శ్రీనివాసులు ఎమ్మెల్యే అభ్యర్థిగా, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో వెనుకబడటంతో పాటు రాష్ట్రాన్ని అప్పులు ఊపిలో తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటమే కాకుండా సంక్షేమ పథకాలు అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాము మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవ్యాంధ్ర ఎంఆర్పీఎస్ కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం సనత్ నగర్ వైసీపీ కార్యాల యంలో గురువారం ఆ పార్టీ అభ్యర్థి మేరిగ మురళీధర్ చేతులమీ దుగా వైసీపీకి మద్దతుగా నవ్యాంధ్ర ఎంఆర్పీఎస్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చంద్రబాబు, మందా కృష్ణయ్యలు 30 ఏళ్లుగా మాదిగలకు అన్యాయం చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో మాదిగల ఆత్మగౌరవాన్ని కాపాడిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్పీఎస్ నాయకులు పరిశపోగు శ్రీనివాసులు, ఆదూరు రత్నం, పల్లాల శ్రీనివాసులు, వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీని వాసులు, జేసీఎస్ కన్వీనర్ చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, దాము, ఎన్ఎంఆర్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు పోతేపల్లి రమణరావు మాదిగ, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ఆదూరు దామోదర్ మాదిగ, మన ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు మాదిగ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పల్లాల సునీత మాదిగ, గుంటక శ్యామ్ మాదిగ, తేజ, వెంకటేష్, రాజు, తంబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిరా చోటాఖాన్ కరాటే శిక్షణా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పద్మావతిపురంలో జాతీయ కోచ్, మహీరా చోటా ఖాన్ కరాటే శిక్షణా కేంద్రం నిర్వాహకుడు బి.సింహాచలం ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాన్ని గురువారం ప్రముఖ సినీనటుడు డాక్టర్ తల్వార్ సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి, ఆరోగ్యం, ఆత్మరక్షణకు చక్కటి దిక్సూచి కరాటే విద్య అని, ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలకు విద్యతోపాటు కరాటే నేర్పించి వారిలో మనోధైర్యం నింపాలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అనం తరం సినీ నటుడు సుమన్ ను ఘనంగా సత్కరించారు .ప్రారంభోత్సవం అతిథులుగా దేవా, మురళి, రమేష్, పాల్గొనగా కరాటే శిక్షకులు కుమార్, నవీన్, సోము, రత్నాకర్, వెంకటేష్, ముస్తాఫ్ శిక్షణ పొందుతున్న కరాటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సార్ మాకు ఏసీ పెట్టించండి...

విశాలాంధ్ర - వెంకటగిరి : ఓ ఆరు అక్షరాల పదం ఆ వ్యక్తిని కదిలించింది, 50 మంది పిల్లలను ఏసీలో నిద్రపోయేలా చేసింది. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బాలసదనం వసతి గృహం నందు పుట్టినరోజు వేడుకలు జరుపుకునేందుకు దొంతు శారదా బాలకృష్ణ దంపతులు వెళ్లారు. అయితే అక్కడ దొంతు బాల కృష్ణ పిల్లలు మీకు ఏం కావాలి అని అడిగారు. అయితే అక్కడున్న ఓ పాప సార్ మాకు ఏసీ పెట్టించండి అని ఎంతో ఆప్యాయంగా అడిగింది. ఆ ఆప్యాయతను చూసిన దొంతు బాలకృష్ణ ఒక్కసారిగా మాటలతో కరిగిపోయాడు అనుకున్నదే తడువుగా చక చక నాలుగు ఏసీలు బిగించడం వాటిని ఈరోజు ప్రారంభించడం జరిగిపోయాయి. ఇలాంటి మానవత్వం ఉన్న వ్యక్తులు ముందుకు వస్తే వ్యవస్థ ఎంతో బాగుపడుతుందని పట్టణ ప్రజలు కొనియాడుతున్నారు.

పేటలో 11 నామినేషన్లు దాఖలు

- ఇప్పటివరకు దాఖలైన మొత్తం నామినేషన్లు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : 121-సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం తే:18-04-2024ది నుండి తే:25-04-2024 ది వరకు దాఖలైన నామినేషన్లు వివరములు తే 18-04-2024 ది1.యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ కిలివేటి సంజీవయ్య. తే 19.04.2024 ది2.యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిలివేటి సుభాషిణి 3.తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా డా. నెలవల విజయశ్రీ4.తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా డా. నెలవల విజయశ్రీ 5.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాడి తిలక్ బాబు తే 20-04-2024 ది6.ఇండిపెండెంట్ అభ్యర్థి గా బురకాల లీలా మోహన్ తే 22-04-2024 ది7.బరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా కందాటి రజినీకాంత్ 8.యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గా కిలివేటి సంజీవయ్య 9.యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుభాషిణి 10.బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి గా తొప్పాని రమణయ్య 11.ఇండిపెండెంట్ అభ్యర్థిగా శ్రీమతి నిడిగుంట అరుణ తే 23-04-2024 ది12.ఇండిపెండెంట్ అభ్యర్థిగా నెలవల జగదీష్ 13.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా కన్నంబాకం హరి కృష్ణ తే 24-04-2024 ది14.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చందనముడి శివ 15.తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి గా నెలవల రాజేష్ 16.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కన్నంబాకం హరి కృష్ణ 17.తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి గా డా. నెలవల విజయ శ్రీ 18.బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి గా తొప్పాని రమణయ్య 19.ఇండిపెండెంట్ అభ్యర్థిగా శ్రీమతి నిడిగుంట అరుణ తే 25-04-2024 ది120.బరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా కందాటి రజినీకాంత్ 21.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చందనముడి శివ 2.సమాజ్ వాజ్ పార్టీ అభ్యర్థి గా బిగువు శ్రీనివాసులు 23.యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా కిలివేటి సంజీవయ్య 24.యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా కిలివేటి సుభాషిణి 25.ఇండిపెండెంట్ అభ్యర్థిగా కిన్నెలూరు సుబ్బ రాఘవులు 26. తెలుగు దేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి డా. శ్రీమతి నెలవల విజయశ్రీ 27.తెలు గుదే శం పార్టీ ఉమ్మడి అభ్యర్థి నెలవల రాజేష్ 28.ఇండిపెండెంట్ అభ్యర్థి కిలి వేటి పెంచలయ్య 29.నేషనల్ కాంగ్రెస్పార్టీ అభ్యర్థి గాడి తిలక్ బాబు 30 ఇండిపెండెంట్ అభ్యర్థిగా గాడి తిలక్ బాబు 31.ఇండిపెండెంట్ అభ్యర్థిగా కండ్రిగ ప్రసాద్ ఈనెల తే:18-04-2024ది నుండి తే: 25-04-2024ది వరకు 31 నామినేషన్లు రిటర్నింగ్ అధికారి చంద్రమునికి అందజేశారు.

టిడిపి గెలిస్తేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం రోజున మండలంలోని బోడేవారి పల్లి నేతి గుంట పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరుతూ టిడిపి పార్టీ అధికారంలోకొస్తేనే నిరుద్యోగ యువతకు ఉజ్జల భవిష్యత్తు లభిస్తుందని ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాధవరెడ్డి విరుపాక్షి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ ప్రభుత్వం పరిపాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు రౌడీయిజం గుండాయిజం దోపిడి దౌర్జన్యాలు సామాన్య ప్రజలు రాష్ట్రంలో జీవించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు అటువంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టడం కోసం ప్రజలంతా కంకణం కట్టుకుని నడుం బిగించి ఒకే తాటి పైకి రావాలని తద్వారా టిడిపి కు ఓటు వేస్తే అధికారంలోకి టిడిపి ప్రభుత్వం వచ్చి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందించడం జరుగుతుందన్నారు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మహిళల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందించడం జరుగుతుందన్నారు ప్రజ మహిళా యువత విద్యార్థుల సంక్షేమం రైతన్నల సంక్షేమం లక్ష్యంగా ఎన్డీఏ ఉమ్మడి పార్టీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించడం జరిగిందని ఇవన్నీ ప్రజలకు అందితే ప్రజల ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు మరియు ముఖ్యంగా రాజధాని లేని రాష్ట్రానికి రాజధాని నిర్మించడం పోలవరం పూర్తి చేయడం నిరుద్యోగ యువత ఉద్యోగాలు కల్పించడం కోసం అనేక పరిశ్రమలను తీసుకొని రావడం జరుగుతుందన్నారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్లే విధంగా ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల ఎన్ డి ఏ అభ్యర్థులు చల్లా రామచంద్రారెడ్డిని కిరణ్ కుమార్ రెడ్డిని ఓట్లు వేసి గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణానాయక్ ప్రసాద్ స్వామి గంగులప్పా గంగాధర్ వెంకటరమణ పులిమోహన్ రవికుమార్ జనసేన నాయకులు హరి నాయక్ చైతన్య రాయల్ బాలాజీ నాయక్ బొడ్డు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్నా...!

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఫలానా పార్టీ... ఫలానా పేరు కలిగిన నేను... ఫలానా నియోజవర్గం నుంచి ఎమ్మెల్యే పదవికి... ఎంపీ పదవికి పోటీ చేస్తున్నాను. సొంత రాజ్యాంగం లేదా పార్టీ రాజ్యాంగాన్ని కాకుండా భారత రాజ్యాంగాన్ని మాత్రమే అమలు చేస్తానని... సొంత సార్వభౌమాధికారాన్ని కాకుండా... దేశ సార్వభౌమాధి కారాన్ని కాపాడుతానని... ప్రజలకు మంచి చేసే విషయంలో భయం గాని... పక్షపాతం గాని చూపనని... బంధుప్రీతి ఉండదని.. బినామీలతో, దళారులతో చెట్ట పట్టాలు చేయనని... ఇతరుల ఆస్తుల జోలికి వెళ్లనని... ప్రభుత్వ భూములను పేదలకు మాత్రమే పంచు తానని... ఎవరిపైనా కక్ష గట్టనని... అక్రమ కేసులు బనాయించనని... రౌడీయిజాన్ని ప్రోత్సహించనని ...పోలీసులను, అధికా రులను అడ్డుపెట్టుకొని ప్రజలను ఇబ్బంది పెట్టనని.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని... ప్రజల సమస్యలే నా సమస్యగా భావిస్తానని... సొంత ఆస్తులు పెంచుకోవడానికి, ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేయనని, కుటుంబ పాలన సాగించనని... నా విజయం కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు సహాయ సహకారాలను అందిస్తానని... 'అహం' ప్రదర్శించనని.. తల్లిదండ్రుల సాక్షిగా... దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను... మాట తప్పను ... మడమ తిప్పను... మాట తప్పితే నా మడమ తిప్పడానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిస్తూ.

ఎమ్మెస్‌బాబు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-చిత్తూరు: పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు నామినేషన్ దాఖలు చేశారు. గురువారం పూతలపట్టులోభారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నయవంచన పాలనైన వైసీపీ ప్రభు త్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాం గ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురుకాంగ్రెస్‌పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్‌అభ్యర్థి మోటుకూరు జగపతి స్పష్టం

విశాలాంధ్ర -చిత్తూరు : కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా వైపల్యం చెందాయని చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మోటుకూరు జగపతి ఆరోపించారు. నామినేషన్ల దాఖలు చివరి రోజైన గురువారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం జగపతి విలేకరులతో మాట్లాడుతూ . గత ఐదేళ్లుగా కేంద్ర, రాష్ట్రాల్లో అభివృద్ధి బాగా కుంటపడిపోయిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు అణగారిన వర్గాలపై నరమేధం జరుగుతోందని, ఇతర ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆరోపించారు. రాష్ట్రం విడిపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సందర్భంగా రాష్ట్రానికి అందాల్సిన బడ్జెట్ ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం మోకా లడ్డుతోందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, లోటు బడ్జెట్ ను అధిగమించడం, రైల్వే జోన్ కావాలంటే ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తాను చిత్తూరు ఎంపీగా విజయం సాధిస్తే చిత్తూరు జిల్లాలో మూతపడ్డ చక్కర కర్మాగాలను తిరిగి తెరిపించడం, రైతులు పండిస్తున్న మామిడితో పాటు ఇతర పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టికారామ్ తో పాటు ఎంపీ అభ్యర్థి కుటుంబ సభ్యులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపికి బీజేపీ అమ్ముడుపోయింది

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు: తెలుగుదేశం పార్టీకి భారతీయ జనతా పార్టీ అమ్ముడుపోయిందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆరోపించారు. గంగాధర నెల్లూరు మండలం వేల్కూరు పంచాయతీలో గురువారం వైసీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపికి అమ్ముడుపోయిందని ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో మాజీ డిసిఎంఎస్ అధ్యక్షులు బాబురెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, వైసీపీ యువనేత ప్రవీణ్ రెడ్డి, వేల్కూరు సర్పంచ్ లలిత మోహన్, ఎంపీటీసీ రంజిని పాల్గొన్నారు.

దిలీప్ ఆధ్వర్యంలో మేరిగ ప్రచారం

విశాలాంధ్ర-చిల్లకూరు: బూదనం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు కనపర్తి దిలీప్ రెడ్డి ఆద్వర్యంలో గూడూరు అసెంబ్లీ నియోజక వర్గం వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి మేరిగ మురళీధర్ ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. బారీ ర్యాలీ చేపట్టి, ఓటర్లను కలసి మద్దతు పలకాలని కోరారు. ఒక ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి తనను గెలిపించాలని మరో ఓటు యంపి అభ్యర్థి గురుమూర్తికి వేసి యంపి ని చేయాలని కోరారు. కమ్మవారిపాళెం గ్రామంలో సర్పంచ్ చిట్టేటి నారాయణ, వైఎస్సార్ నాయకులు నక్కా రాజేష్ లు మేరిగ ప్రచారంలో పాల్గొని విజయవంతం చేసారు. అనంతరం కడివేడు మరియు తిమ్మనగారిపాళెం గ్రామాలలో ప్రచారానికి బయలుదేరారు.

కాంగ్రెస్ అభ్యర్థి రమేష్‌బాబు రెండో సెట్టు నామినేషన్

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు : చిత్తూరుజిల్లాలో జీడీ నెల్లూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ కాబడింది దీంతో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున రమేష్ బాబు గురువారం రెండో సెట్టు నామినేషన్ దాఖలా చేశారు. రిటర్నింగ్ అధికారి వెంకట శివ నామినేషన్ పత్రాన్ని అందించారు. అదేవిధంగా వివిధ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు చివరి రోజు12 నామినేషన్లు వేశారు అని ఎన్నికల అధికారి విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

1,00,400. నగదును సీజ్ చేసిన చెక్‌పోస్ట్ తనకీ బృందం

విశాలాంధ్ర-గుడిపాల : గుడిపాల మండలంలోని గొల్లమడుగు చెక్పోస్ట్ వద్ద చేపట్టిన వాహన తనిఖీలలో బాగంగా ఎటువంటి రసీదు లేకుండా తరలిస్తున్న రూపాయలు 1,00,400 నగదును సీజ్ చేసినట్లు ఎస్ఎస్టి టీం లీడర్ గణపతి తెలిపారు. ా26ఉజ1767 గల ఈ వాహనం తమిళనాడు నుండి చిత్తూరు వైపు వెళుతున్న వాహనం, ఈ తనిఖీల్లో పాల్గొన్న సిబ్బంది ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి, ఎస్సై శ్రీనివాసరావు, ఏ ఆర్ ఎస్ ఐ నాగరాజు, హెడ్ కానిస్టే బుల్ వి గోపి, పీసీ శ్రీహరి, ఎబినేసన్, పాల్గొన్నారు. ఈ పట్టుబడిన నగదును సరియైన బిల్లుల సమర్పించి తిరిగి పొందవచ్చని ఎస్ ఎస్ టీం గణపతి అన్నారు.

శ్రీకాళహస్తిలో 27మంది...44 నామినేషన్లు

చివరి రోజు 13 మంది దాఖలు - నేడు నామినేషన్ల పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మొత్తం 27మంది అభ్యర్థులు 44 నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. చివరి రోజైన గురువారం 13మంది నామినేషన్లు దాఖలు చేశారన్నారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ఉంటుదని రవిశంకర్ రెడ్డి తెలిపారు. చివరి రోజున నామినేషన్లు దాఖలు చేసిన వారిలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి (టీడీపీ), బొజ్జల రిషితారెడ్డి (టీడీపీ), బియ్యపు శ్రీ పవిత్ర (వైసీపీ), పామూరు శ్రీనివాసులు (జై హిందుస్తాన్ పార్టీ), పులి పుష్ప (వీసీకే పార్టీ), ఎన్. వినీత (జాతీయ జనసేన పార్టీ), చిల్లకూరు సురేష్ (స్వతంత్ర), వి.రమేష్ (తెలుగు రాజాధికార సమితి), ఎం.నాగరాజు (స్వతంత్ర), ఎస్.మునీంద్ర (నీతి నిజాయితీ పార్టీ), కె.చిరంజీవి (స్వతంత్ర), సింగమాల సుబ్రహ్మణ్యం (స్వతంత్ర), డి.గోవిందస్వామి (సమాజ్ వాదీ పార్టీ) ఉన్నారని రవిశంకర్ రెడ్డి తెలిపారు.

రిలయన్స్ జ్యువెల్స్ వింధ్య కలెక్షన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: భారతదేశపు ప్రముఖ ఆభరణాల బ్రాండ్ రిలయన్స్ జ్యువెల్స్ ఈ సంవత్సరం అక్షయ తృతీయ రోజున వింధ్య కలెక్షన్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రత్యేకమైన, అద్భుతమైన కలెక్షన్లతో పండుగలను జరుపుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. 'జ్యువెల్స్ ఆఫ్ ఇండియా' కలెక్షన్ సిరీస్‌లో తొమ్మిదోదైన వింధ్య మధ్యప్రదేశ్లోని గొప్ప కళా సంప్రదాయాల నుంచి ప్రేరణ పొందింది. వారణాసిలోని రిలయన్స్ జ్యువెల్స్ స్టోర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఫ్యాషన్ ఐకాన్, బాలీవుడ్ దివా దిశా పటానీ ప్రత్యేక ఫెస్టివల్ కలెక్షన్‌ను ఆవిష్కరించారు. హిందూ సంస్కృతిలో శ్రేయస్సు, సమృద్ధిని సూచించే పవిత్ర పండుగ అక్షయ తృతీయ, ఆభరణాలు కొనడానికి సరైన సందర్భమిది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రిలయన్స్ జ్యువెల్స్ వింధ్య కలెక్షన్ మధ్యప్రదేశ్ గొప్ప సాంస్కృతిక వారసత్వం, నిర్మాణ వైభవానికి నివాళి అర్పించే విధంగా అద్భుతమైన ఆభరణాల శ్రేణిని అందిస్తోంది. గ్వాలియర్ కోట, సాంచి స్థూపం, ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయం, మితౌలి, బటేశ్వర్ దేవాలయాలు వంటి మధ్యప్రదేశ్లోని ప్రసిద్ధ కట్టడాల స్ఫూర్తితో ప్రతినగనుడిజైన్‌చేసినట్లురిలయన్స్ జ్యువెల్స్ సీఈవో సునీల్ నాయక్ తెలిపారు.

ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ ను గెలిపించండి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామంలో గురువారం బీజేపీ గూడూరు నగర అధ్యక్షులు అరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు ఎన్డీయే బలపరిచిన బీజేపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావుకు కమలం గుర్తుపై, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్డీయే బలపరిచిన తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ ఎస్టి, మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజెపి యువ నాయకులు మధిర సునీల్ కుమార్, గూడూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికాల సురేష్, ఉపాధ్యక్షులు రావుల సీనయ్య గౌడ్, ఆత్మకూరు కొండయ్య, ఓబీసీ ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

షార్ ఉద్యోగి ఆత్మహత్య

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం షార్ శ్రీహరికోటలో వి ఎస్ ఎస్ సి ఎలక్ట్రికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న మెడబాలెం కోదండ గంగేశ్వర్ (31) పట్టణ పరిధిలోని కె ఆర్ పి కాలనీలో నివాసముంటున్న తన గృహంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచే సుకుంది. వివరాల మేరకు కాకినాడ జిల్లా, తొండంగి మండలం, పైడికొండ గ్రామానికి చెందిన షారులో వి ఎస్ ఎస్ సి ఎలక్ట్రికల్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న మెడ బాల్యం కోదండ గంగేశ్వర్ ఎంతో చలాకీగా అందరితో కలివిడిగా ఉండే వాడని ఏ కారణం చేత ఆత్మహత్యకు పాల్పడ్డాడు తమకు తెలియట్లేదు అని తన తోటి స్నేహితులు ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడే దొరికిన ఆత్మహత్య ఉత్తరాన్ని సేకరించి అందులో మృతుడు తనకు ఇప్పటివరకు జీవితం చాలని ఇకపై జీవితం మీద తమకు అవసరం లేదనీ ఆత్మహత్య ఉత్తరంలో రాసి ఉన్నట్టు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసు పత్రి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై కోట రహీం రెడ్డి తెలిపారు.

శివయ్య ఆశీస్సులతో మధుసూదన్‌రెడ్డి విజయం తథ్యం
ముక్కంటి ఆలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శివయ్య ఆశీస్సులతో బియ్యపు మధుసూదన్ రెడ్డి విజయం తథ్యమని ముక్కంటి ఆలయ ఛైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు అన్నారు. పట్టణంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 23 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతు సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నవరత్న పథకాలు, గడపగడపకు అందాయని తెలియజేశారు. అన్ని వర్గాలు ప్రజలందరూ ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు, ఓసీలు అయినా కూడా అన్ని వర్గాలకు, ప్రతి ఒక్క కుటుంబంకి కూడా నవరత్న పథకాలు అందాయన్నారు. ఈ ఎన్నికలలో గతంలో కంటే కూడా రెట్టింపు మెజార్టీతో బియ్యపు మధుసూదన్ రెడ్డిని శ్రీకాళహస్తి శాసనసభ్యులుగా విజయం సాధించే విధంగా మన వైయస్సార్సీపీ నాయకులందరూ సైనికులకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు 23వ వార్డ్ ఇంచార్జ్ ఎంఆర్ మురళి యాదవ్, పుట్టం రాజా ముదిరాజ్, కంట ఉదయ్ కుమార్, మొగరాల గణేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, ఉత్తరాజ శ్రవణ్ కుమార్, షఫీ,జబ్బార్ బాయ్, భాష, షేక్ జిలాని భాష, శ్రీవారి సురేష్, గరికపాటి చంద్ర, ఆశ కిరణ్, వెంకటసుబ్బయ్య, వేలూరు రమేష్, బలరాం, గిరి ప్రసాద్ గౌడ్, మోహన్, జయ్ శంకర్, షేక్ షఫీ, వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిందే
చిత్తూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిక్కీరాయల్

విశాలాంధ్ర -చిత్తూరు : అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కాంగ్రెస్‌చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి టిక్కీరాయల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ఆయన గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మీడియాతో టిక్కీరాయల్ మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ చేసిందని తెలిపారు. మిగిలిన ఏ పార్టీకి కూడా చిత్తూరులో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి చిత్తూరు నియోజకవర్గంలో తనను విజయపథంలో నడిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చిత్తూరు నియోజకవర్గంలో తాను ఒక రూపాయి డబ్బు, ఒక్క మద్యం బాటిల్ కూడా ఓటర్లకు ప్రలోభ పెట్టకుండా నిజాయితీగా ఓట్లు అభ్యర్థిస్తానని తెలిపారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో 9 పథకాలు పొందుపరిచామని, వాటిని తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగాలు రావాలంటే సుధీర్ రెడ్డిని గెలిపించండి
యువత ఉపాధ్యక్షులు వంకాయల సిద్దులయ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : యువతకు ఉద్యోగాలు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, కావున ప్రతి ఒక్క విద్యార్థికి ఉద్యోగాలు రావాలంటే టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించండని యువత ఉపాధ్యక్షులు వంకాయల సిద్దులయ్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బిపి అగ్రహారం 34 వ వార్డులో గాండ్ల కులస్తుల ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల అనే కార్యక్రమంలో భాగంగా గాండ్ల కులస్తుల యువతను ప్రోత్సహిస్తూ రాబోయే శాసనసభ ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి అనేక పరిశ్రమలు రావాలంటే విదేశాలలో ఉన్నతమైన చదువులు చదివినటువంటి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బలపరిచిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డులో ఉన్న గాండ్ల కులస్తులను ఐక్యత పరుస్తూ గాండ్ల కులస్తుల బిసి డిక్లరేషన్ కరపత్రాలను ఇంటింటికి పంచి బొజ్జల గెలవాలి...శ్రీకాళహస్తి వెలగాలి అనే నినాదంతో పట్టణ యువత అధ్యక్షులు వంకాయల గాండ్ల సిద్దులయ్య గాండ్ల కులస్తులను, యువతను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో గాండ్ల, తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరి బాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గాండ్ల నాగమణి, గాండ్ల హరి, గాండ్ల దుర్గమ్మ, గాండ్ల మనీ, గాండ్ల నవీన్, గాండ్ల సాయి, గాండ్ల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల భద్రత టిడిపి తోనే సాధ్యం

విశాలాంధ్ర -చిత్తూరు: మైనార్టీల భద్రత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి ప్రసాదరావు. చిత్తూర్ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ తెలిపారు. గురువారం చిత్తూరులో మైనారిటీ మినీ మేనిఫెస్టో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మేనిఫెస్టోను రూపొందించమన్నారు . భారత రాజ్యాంగానికి అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు నాలుగు శాతం రిజర్వేషన్లను కల్పించి వారి ఉన్నతికి పాటు పడ్డారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా మహమ్మదీల రక్షణకు అన్ని చర్యలు తీసుకొన్న విషయాన్ని ముస్లిం సమాజం గుర్తించాలని సూచించారు. కొన్ని రాజకీయ పార్టీలు చేసే అసత్య ఆరోపణలను మైనార్టీలు పరిగణలోకి తీసుకోకూడదని తెలియజేశారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి పాటుపడతామని, ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తామని ఈ సందర్భంగా తెలి పారు. ముస్లిం మైనారిటీలను అన్ని రకాల ఆదుకునేందుకే తాము మ్యేనిఫెస్టోను ఆవిష్కరించి నట్లు తెలియజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలతో పాటు ముస్లిం మైనా ర్టీలకు దుల్హన్ పథకం, ముస్లిం కార్పొరేషన్లను, అర్హులైన ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం, నూరు భాష ఫెడరేషన్ కు ప్రతి సంవత్సరం 100 కోట్ల కేటా యింపు, హజ్ హౌస్ నిర్మాణం, విదేశీ విద్యా పథకాన్ని అమలుపరచడం, సబ్సీ డీతో కూడిన వడ్డీ లేని రుణాలను అందజేస్తారన్నారు. ఇవన్నీ కూడా మాటలకే పరిమితం కాకుండా చేతల్లో కూడా చేసి చూపుతామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యేలు సీకే బాబు, ఏ ఎస్ మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జనసేన నేత ఆరీఫ్, టిడిపి మైనారిటీ నాయకులు షంషీర్, ఆత్తూ బాయ్, జిలానీ, జాఫర్, అన్సర్, గౌస్ బకాష్, మహబూబ్ బాషా, సర్దార్, మున్నా, షరీఫ్, రిజ్వాన్, ఉస్మాన్, కుయా, హకీమ్ గౌష్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినుత కోటా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. వినుత కోటా జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని 4 మండలాల్లో నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు జరిపి 14 చోట్ల కేక్ కట్టింగ్, అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వినుత కోటా జన్మదినంను పురస్కరించుకొని రామసేతు వంతెన వద్ద భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. అలాగే శ్రీకాళహస్తి పట్టణంలోని గోశాల నందు గోవులకు దానా అందించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం ఏరియా ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్, జ్యూస్, పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర ఆలయం , బిక్షాల గాలి గోపురం వద్ద అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, ఇందిరా కాలనీ నందు కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. తొట్టంబేడు మండలం, చిలకావారి కండ్రిగ నందు కేక్ కట్టింగ్ నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, బంగారమ్మ కాలనీ నందు కేక్ కట్టింగ్ నిర్వహించారు. తొట్టంబేడు పంచాయతీ లోని అమ్మ ఆశ్రమం నందు వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఏర్పేడు టౌన్ నందు కేక్ కటింగ్ ,అన్నదానం నిర్వహించారు. ఏర్పేడు మండలం, వికృత మాల ఆశ్రమం నందు కేక్ కటింగ్ చేసి, స్నాక్స్ అందించారు. రేణిగుంట మండలం అక్షయ క్షేత్రం అందు బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. రేణిగుంట పట్టణం బస్టాండ్ సెంటర్ వద్ద భారీ కేక్ కట్ చెయ్యడం జరిగింది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు శ్రీకాళహస్తి పట్టణం లోని పార్టీ కార్యాలయం నందు వినుతని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పైన కార్యక్రమాల్లో ఆ ఆ మండలాల నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ : చింతామోహన్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు తొట్టంబేడు మండలాల పరిధిలోని చెల్లూరు, ఎండి పుత్తూరు, కందాడ, ముసలిపేడు, పూడి కాలనీ, ఇలగనూరు, కొణతనేరి, కనపర్తి, బేరివారి మండపం ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ఎన్నికల గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందించి హస్తం గుర్తుకు ఓట్లు వేసి అభివృద్ధికి చోటు కల్పించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడమే కాకుండా రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కోసం ప్రత్యేక చట్టం చేస్తామని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీ ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు 30 వేల రూపాయలు, ఈ విద్యార్థులకు ఏడాదికి 40,000 స్కాలర్షిప్పు అందిస్తామన్నారు. అలాగే ప్రతి మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ఉచితంగా ఇస్తామన్నారు. ప్రతి ఇంటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తేజోవతి, సరేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో తిరుపతి ఆకాష్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో ఆకాష్ కు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి 100% పర్సం టైల్ సాధించి టాప్ ర్యాంకర్లుగా నిలిచారని ఆకాష్ విద్యాసంస్థలు ప్రకటించాయి. జాతీయస్థాయిలో (ఉమెన్ క్యాటగిరి)టాప్ ర్యాంక్ 1 సాన్వి జైన్ సాధించి ఆకాష్ ప్రతిష్టను ఉన్నత స్థితిలో నిలిపారన్నారు. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన ఇద్దరు విద్యార్థులు 99 కి పైగా పర్సం టైల్ సాధించి గుర్తింపు పొందారన్నారు.ఈ మేరకు గురువారం ఎయిర్ బైపాస్ రోడ్,ఎం ఆర్ పల్లి లో గల ఆకాశ విద్యాసంస్థల కార్యాలయంలో విజేతలను ఘనంగా సత్కరించారు. రిథివిక్ 99.31 పర్సంటైల్ సాధించగా, కనాలా జయచంద్రా రెడ్డి 99.11 పర్సంటైల్ సాధించాడు.వీరితోపాటు ఎం శివ చరణ్, చక్రాల వంశి కృష్ణ, వెంకట మురళి కృష్ణ రెడ్డి, సాయి రోహిత్ రెడ్డి, తనుశ్రీ రెడ్డి, హరిత కూడా 98. పైగా పర్సంటేజ్ సాధించారని సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ కంచర్ల సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా వారికి మేళతాళాల మధ్య ఊరేగించి ఉత్సాహపూరితమైన వాతావరణంలో మెమెంటోలు, మెడల్స్, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెడ్ మోడెమ్ నరసింహులు, అకాడమిక్ హెడ్ ఇంజనీరింగ్ పురిజాల రామ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ర్యాంకులు సాధించిన తొమ్మిది మందితో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 25 మందిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆల్ ఇండియా ఉమెన్ క్యాటగిరిలో శాన్వి జైన్ ఒకటో ర్యాంక్ తో పాటు సాయి దివ్య తేజ రెడ్డి 15 ర్యాంకు, రిసీ సుక్ల 19వ ర్యాంకు సాధించి 50 లోపు ర్యాంకులలో తాము మూడు ర్యాంకులను కైవసం చేసుకున్నట్టు వెల్లడించారు. వందలోపు ఎనిమిది ర్యాంకులు 500 లోపు 36 ర్యాంకులు వెయ్యిలో 1000 లోపు 62 ర్యాంకులను సొంతం చేసుకున్నట్టు అసిస్టెంట్ డైరెక్టర్ ప్రకటించారు.

ఒలంపియాడ్ పరీక్ష ఫలితాలలో...
రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అరిహంట్ పబ్లికేషన్స్ వారు నిర్వహించిన నేషనల్ ఒలంపియాడ్ పరీక్షల్లో రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో నేషనల్ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. 2024 జనవరిలో అరిహంట్ పబ్లికేషన్స్ వారు నిర్వహించిన నేషనల్ ఒలంపియాడ్ ఎగ్జామ్స్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో స్థానిక రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు గణిత శాస్త్రంలో ఎస్.కె అఖియాకు నేషనల్ ర్యాంకు -1, కె. పృథ్వీరాజ్ కు నేషనల్ బ్యాంక్- 3 సాధించారు. ఈ ఒలంపియాడ్ ఎగ్జామ్ ను మొత్తం 50 మంది వ్రాయగా ఇందులో 23 మందికి నేషనల్ ర్యాంకులు వచ్చాయి. ఈ సందర్భంగా కళాశాల నందు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ జయ భారత రెడ్డిలు మొదటి ర్యాంకు సాధించిన ఎస్.కె. అఖియాకు, మూడో ర్యాంకు సాధించిన కే.పృథ్వీరాజ్ కు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. మిగిలిన 23 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించి, ర్యాంకులు సాధించిన విద్యార్థులందరిని అభినందించారు.

విజయోత్సవాన్ని తలపించేలా మోహిత్‌రెడ్డి నామినేషన్

- వైకాపా కార్యకర్తలు అభిమానులతో కిక్కిరిసిన రహదారులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామినేషన్ వేడుక విజయోత్సవాన్ని తలపించింది. ఈ వేడుకకు చంద్రగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆరు మండలాలు చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం, తిరుపతి రూరల్ నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు పోటెత్తారు. మండు టెండలను సైతం లెక్కచేయక తరలివచ్చిన ప్రజానీకంతో రహదారులు కిక్కిరిసాయి. డప్పుల మోత బాణసంచా పేలుళ్లు దారి పొడవునా నిర్విరామంగా కొనసాగాయి. జై జగన్ నామస్మరణతో అభిమానం ఉప్పొంగింది. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు వెల్లువెత్తాయి. గురువారం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ జన జాతారను తలపించింది. మహిళలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకుల్లో జోష్ నెల కొంది. యువత కేరింతలు ఆకాశాన్నంటాయి. జానపద కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పట్ల ఆధరణ, జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమాభివృద్ధి విధానాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం పట్ల అభిమానం ఏమాత్రం తగ్గలేదని ప్రభంజనంగా తరలివచ్చిన ప్రజలు రుజువు చేశారు. నాగాలమ్మ దేవాలయం నుండి క్లాక్ టవర్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. 50 వేల మందికి పైగా ప్రజల మధ్యన ఈ ర్యాలీ కొనసాగింది. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు నమస్కరిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుకు సాగారు. ర్యాలీలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, నగిరి ఎమ్మెల్యే ఆర్ కె రోజ, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, విజయానంద రెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ముందుగా చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తుమ్మలగుంట చాముండేశ్వరి దేవి, చంద్రగిరి మూలస్థానమ్మ ఆలయంలో, నాగాలమ్మ గుడిలో అమ్మవారి పాదాల చెంత నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకుల నుంచి నామినేషన్ పత్రాలను అందుకున్నారు. తల్లి చెవిరెడ్డి లక్ష్మి , క్రిస్టియన్ మత పెద్దలు మోహిత్ రెడ్డి ని ఆశీర్వాదం అందుకొన్నారు. చంద్రగిరి బైపాస్ రహదారి నుండి సాగిన ఈ ర్యాలీ బస్టాండ్ టవర్ క్లాక్ వరకు సాగి అక్కడ ప్రసంగం అనంతరం కాలాతీతం అవుతుండటంతో నేరుగా తిరుపతి ఆర్డీవో ఆఫీసుకు నామినేషన్ కు బయలుదేరి వెళ్లారు.

కోలాహలంగా నేదురుమల్లి నామినేషన్

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం నామినేషన్ దాఖలు చేసిన నేదురుమల్లి కిక్కిరిసిన గిరివీధులు జై రామన్న , జై జగనన్న అంటు హర్షద్వా నాలు...నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నామినేషన్ గురువారం దాఖలు చేశారు. నేదురుమల్లి ఇంటి వద్ద నుంచి ప్రజలు నామినేషన్ కు వచ్చారు. నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అభిమాను లను చూడడంతో నేదురుపల్లి రామ్ కుమార్ రెడ్డి ఉత్సాహం 100 రెట్లు పెరిగింది. ఇసుకేస్తే రాలనంత జనం రోడ్లపై కిక్కిరిశారు. అభిమానుల మధ్య నామినేషన్ కేంద్రానికి ర్యాలీగా వచ్చారు. ఎన్ జే ర్ సర్కిల్ వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహానికి నమస్కరించుకొని నామినేషన్ కేంద్రానికి వెళ్లారు.

జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన పుంగనూరు టిడిపి నేతలు

విశాలాంధ్ర - పుంగనూరు: నియోజవర్గంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పట్టున్న నేతలు పలమనేరు టిడిపి అభ్యర్థి మాజీ మంత్రివర్యులు నూతన కాలువ అమర్నాథ్ రెడ్డి సోదరుడు నూతన కాలువ శ్రీనాథ్ రెడ్డి ఆయన సతీమణి నూతన కాలువ అనూష రెడ్డి గురువారం రోజున కడప జిల్లాలోని పులివెందులలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరడం జరిగింది వీరు వైసీపీలో చేయడానికి వీరు వైసీపీలో చేరడానికి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి కృషి చేయడం జరిగిందన్నారు వైసిపి పార్టీ గెలుపు కోసం నియోజకవర్గంలో కష్టపడి పని చేయడం జరుగుతుందని మరల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గెలిపించుకుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

మీడియా కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరు భేష్

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోలీస్ అబ్జర్వర్‌గా నియమితులైన అరవింద్ సాల్వే జిల్లా సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా కమాండ్ కంట్రోల్ రూమ్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం, సి-విజిల్ తదితరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఉదయం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల మ్యాపులను పరిశీలి ంచారు. ఎంసిఎంసి, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్ కంట్రోల్ రూం, సోషల్ మీడియా మానిటరింగ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం, హెల్ప్ లైన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును ఆరా తీయగా చేపట్టిన పలు చర్యలను మీడియా నోడల్ అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య అబ్జర్వర్ కు వివరించారు. అలాగే మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలు, ఫిర్యాదులకు సంబందించి వివరా లను కంట్రోల్ రూం నుంచి జిల్లా ఎన్నికల అధికారి గారి సూచనల మేరకు ఎంసీసీ నోడల్ అధికారి సంబం ధిత రిటర్నింగ్ అధికారు లకు పంపబడు తుందన్నారు. వారు అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. సోషల్ మీడియాకు సం బంధించి ఫేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, యూ ట్యూబ్ మాధ్య మాలలో వచ్చే రాజకీయపరమైన ప్రకటనలకు ఎంసీఎంసీ ప్రీసర్టిఫికేషన్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై 24X7 పర్యవేక్షించి ఉల్లంఘ నలపై ఎంసీసీకి పంపుతామని... వారి ద్వారా నోటీస్ లు రిటర్నింగ్ అధికారి ద్వారా అందచేసి తదుపరి చర్యలు నిబంధనల మేరకు తీసుకో వడం జరుగుతోందని తెలిపారు. అనంతరం సి-విజిల్ పర్యవేక్షక విభా గాన్ని, స్టాటిక్ సర్వేలెన్స్ టీం లు, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం లు క్షేత్రస్థా యిలో పరిశీలనకు సంబంధించి ఆయా వాహనాలకు అమ ర్చిన జి. పి ఎస్ విధానం ద్వారా ఆయా వాహనాలు ఎక్కడ ఉన్నది.. నిఘా బృం దాల కదలికలను పరిశీలించే కంట్రోల్ రూమ్ నిర్వ హణా తీరును పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఏదైనా ఎన్నికల సంబం ధిత ఫిర్యాదులకు తన మొబైల్ నంబర్ 915414 1876కు ఫోన్ ద్వారా కానీ... మెయిల్ ఐడి ద్వారా సంప్రదించాలని తెలిపారు. అబ్జ ర్వర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు చంద్ర శేఖర్, సంబంధిత నోడల్ అధికారులు దశరథ రామిరెడ్డి, సతీష్, పోలీస్ అధికారులు ఉన్నారు.

పులివర్తి నాని నామినేషన్ ఉత్సవం - పసుపు మయమైన చంద్రగిరి

- భారీ ఎత్తున పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు

విశాలాంధ్ర - చంద్రగిరి: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నామినేషన్ మహోత్సవం తో చంద్రగిరి పసుపు మయమైంది. ఎక్కడ చూసినా జనం. ఎటువైపు చూసినా జనం. పసువు, తెలుపు, కాషాయం జెండాలతో రంగుల హరివిల్లు. నింగినంటే నినాదాలతో హోరెత్తిన నామినేషన్ మహోత్సవం. జై బాబు జై జై బాబు, జై నాని జై జై నాని అని దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. విజయోత్సవ ర్యాలిని తలపించే ఈ నామినేషన్ కార్యక్రమంలో మేళతాళాలు డప్పు వాయిద్యాలు బాణసంచా తో కార్యకర్తలో కొత్త ఉత్సాహం నిండి ఆనందోత్సాహాల మధ్య నామినేషన్ మహోత్సవ కార్యక్రమం సాగింది. తెదేపా చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు తో ఈ ర్యాలీ అగ్రహారం(సదరన్ స్ప్రైస్) కూడలి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ఉప్పెనలా జనం పోటెత్తారు. రహదారులు జనజాతరను తలపించాయి. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నామినేషన్ ప్రక్రియలో భాగంగా పులి వర్తి నాని, కుటుంబ సభ్యులు చంద్రగిరి శ్రీ నాగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాని టవర్ క్లాక్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పులివర్తి కుటుంబ సభ్యులకు తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ర్యాలీ అనంతరం పులివర్తి నాని నాయకులు కార్యకర్తలు అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలుతో కలిసి నామినేషన్ కు బయలుదేరారు.

10లోఅత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను

అభినందించిన టీటీడీ ఈవో

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ పాఠశాలల్లో చదువుతూ 10వ తరగతి (2023-24) పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు టీటీడీ పరిపాలన భవనంలో గురువారం టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి మెమొంటోలను బహూకరించి అభినందించి, ఆశీర్వదించారు. అదేవిధంగా జేఈవోలు గౌతమి (విద్య మరియు వైద్యం), వీరబ్రహ్మం టీటీడీ విద్యాశాఖాధికారి డా. భాస్కర్ రెడ్డి టీటీడీ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన మరియు 570కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామి ఆంగ్ల ఉన్నత పాఠశాలలో ఆరుగురు, ఎస్వీ ఉన్నత పాఠశాల నుండి నలుగురు, శ్రీ పద్మావతి బాలికోన్నత పాఠశాల నుండి నలుగురు, శ్రీ గోవిందరాజ స్వామి ఆంగ్ల ఉన్నత పాఠశాల, తిరుమల ఎస్వీ ఉన్నత పాఠశాల, శ్రీ కపిలేశ్వర స్వామి ఉన్నత పాఠశాల, ఎస్వీ ఓరియంటల్ ఉన్నత పాఠశాల, ఎస్వీ బధిర పాఠశాల, భీమవరంలోని ఎస్వీ బధిర పాఠశాల నుంచి ఒక్కొక్క విద్యార్థి చొప్పున మొత్తం 20 మంది విద్యార్థులు ఈవో చేతుల మీదగా మెమొంటోలు అందుకున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని పాఠశాలల్లో 2023 -2024 విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 98 శాతం, తిరుపతిలోని ఎస్వీ బధిర పాఠశాల, భీమవరంలోని ఎస్వీ బధిర పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధిం చాయని టీటీడీ విద్యాశాఖాధికారి డా. భాస్కర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.